సీమ వార్త సాయంకాలం

శనివారం
22 ఆగస్టు 2026

## మహిళలు మరియు విద్యార్థులు వారి హక్కులు,చట్టాల పై అవగాహనా కార్యక్రమం

**ధర్మవరం రూరల్ ఆగష్టు 22 సీమవార్త సాయంకాలం :** ధర్మవరం పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల నందు విద్యార్థులకు ఫోక్సో చట్టం,చైల్డ్ మ్యారేజెస్, చిన్నపిల్లలు మరియు మహిళల పై జరుగుతున్నటువంటి నేరాల పై బాలికలు మరియు మహిళలు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం పట్టణ వన్ టౌన్ సిఐ రెడ్డప్ప పాల్గొని విద్యార్థులకు ఉన్న హక్కులు మరియు చట్టాల గురించి తెలియజేశారు. ఆకతాయిలు ఎవరైనా రోడ్లపైన గాని కళాశాల దగ్గర గాని ఇబ్బందులకు గురిచేస్తుంటే కళాశాల ప్రిన్సిపాల్ కు లేదా పోలీసులకు తెలియజేయాలని తెలిపారు.



## ధర్మవరంలో చేనేతల నిరసన



**ధర్మవరం రూరల్ ఆగష్టు 22 సీమవార్త సాయంకాలం :** అర్హులైన చేనేత కార్మికులకు నేతన్న నేస్తం పథకం అందలేదని నిరసిస్తూ శనివారం ధర్మవరంలో కార్మికులు ధర్నా నిర్వహించారు. పట్టణంలోని మార్కెట్ యార్డ్ వద్ద రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. కూటమి ప్రభుత్వం అర్హులైన చేనేత కార్మికులకు నేతన్న నేస్తం పథకం అందించకుండా మోసం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన ప్రతి చేనేత కుటుంబానికి పథకం అందించాలన్నారు.

## గో సంరక్షణకు...భక్తవస్థలం ఆర్థిక సాయం.

**.....శ్రీ మారెమ్మ దేవి గోశాలకు ప్రిన్సిపల్ భక్తవత్సలం రూ.5,016 విరాళం**

**గోరంట్ల ఆగస్టు 22 సీమ వార్త సాయంకాలం.** మండలంలోని గుమ్మయ్యగారిపల్లిలో వెలసి ఉన్న శ్రీ మారెమ్మ దేవి ఆలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్న శ్రీ మారెమ్మ దేవి గోశాలలోని గోవులకు గడ్డి అందించేందుకు ఎస్పీవీఎం డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ భక్తవత్సలం రూ.5,016 విరాళాన్ని అందజేశారు.ఈ విరాళాన్ని శ్రీ మారెమ్మ దేవి ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ బి. దేవిరాజు స్వామి చేతుల మీదుగా గోశాల నిర్వహణకు అందజేశారు. ఈ సందర్భంగా గోశాల నిర్వహణకు సహకరించిన దాత భక్తవత్సలం దంపతులును శ్రీ మారెమ్మ దేవి ట్రస్ట్ తరపున డాక్టర్ బి. దేవిరాజు స్వామి, ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ బి. దేవిరాజు స్వామి మాట్లాడుతూ గోశాలలోని గోవుల సంరక్షణకు దాతలు ముందుకు వచ్చి తమ వంతు సహాయ సహకారాలు అందించడం అభినందనీ యమని . గోవుల సంరక్షణ కోసం మరింత మంది దాతలు సహకరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో శ్రీ మారెమ్మ దేవి ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ బి. దేవిరాజు స్వామి, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## మచ్చా దత్త రెడ్డి...సూపర్ అర్ధ సెంచరీ

**విజయనగరంలో జరుగుతున్న సీనియర్స్ రాష్ట్రస్థాయి ప్రాబబుల్స్ పోటీల్లో**

**అనంతపురం డెస్క్ ఆగస్టు 22 సీమ వార్త సాయంత్రం.** విజయనగరంలో జరుగుతున్న సీనియర్స్ రాష్ట్రస్థాయి ప్రాబబుల్స్ క్రికెట్ మ్యాచ్ లో అనంతపురం జిల్లాకు చెందిన రంజీ క్రికెటర్ మచ్చా దత్త రెడ్డి అద్భుత బ్యాటింగ్ ప్రదర్శనతో ఆకట్టుకున్నా రు అర్ధ సెంచరీ పూర్తి చేశారు ఆంధ్ర రంజి జట్టును ఎంపిక చేయటానికి జరుగుతున్న పోటీలలోఈరోజు ఆంధ్ర డి జట్టుతో విజయనగరంలో జరుగుతున్న సీనియర్స్ ప్రాబ్లమ్స్ పోటీలలో మచ్చ దత్త రెడ్డి అద్భుత బ్యాటింగ్ ప్రదర్శనతో 70 పరుగులు సాధించారు మూడు సిక్సర్లు ఎనిమిది ఫోర్లు గ్రౌండ్ నలుమూలల కొట్టారు.ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయనగరం లోఆగస్టు 31 వరకు పోటీలు జరుగుతాయి విజయనగరంలో లోని నార్త్ జోన్ క్రికెట్ అకాడమీ నందు జరుగుతున్నసీనియర్స్ రాష్ట్రస్థాయి ప్రాబ్లమ్స్ క్రికెట్ పోటీలలో ఆంధ్ర ఏ జట్టుకు ఆంధ్ర డీ జట్లకు జట్ల మధ్య పోటీ ప్రారంభమైంది ఆంధ్ర బి జట్టు ఆంధ్ర సి జట్ట మధ్య మ్యాచులు ప్రారంభమ య్యాయిప్రతి మ్యాచ్ మూడు రోజులపాటు నిర్వహించడం జరుగుతుంది. మొత్తం ఈ పోటీలు ఆగస్టు 31 వరకు నిర్వహిస్తారు




## పాండిచ్చేరి సీఎం రంగస్వామి తో.... రాయల్ మురళి భేటీ

**అనంతపురం ఆగస్టు 22 సీమ వార్త సాయంత్రం.** పాండిచ్చేరి ముఖ్యమంత్రి శ్రీ ఎన్. రంగస్వామి ని పాండిచ్చేరిలోని క్యాంప్ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళీమోహన్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు ముఖ్యమైన అంశాలపై ఆత్మీయంగా చర్చించారు.



## లగ్నపత్రిక అని వచ్చి... తాళి బొట్టు లేక్కెళ్లారు.

**.... రిటైర్డ్ ఉద్యోగం ఇంట... 5 తులాల బంగారు చైను చోరీ... కేసు నమోదు.**

**గోరంట్ల ఆగస్టు 22 సీమ వార్త సాయంత్రం.** నీ కొడుకు నాకు బాగా తెలుసు మీకు లగ్నపత్రిక ఇవ్వడానికి వచ్చాను వాకిలి తీయండి అని చెప్పి లోపలికి రాగానే ఆ ఇంటి యజమానురాలు మెడలోని 5 బంగారు తాళిబొట్టు చేయను లాక్కుని దుండగులు ఉడాంచిన సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. ఇలాంటి సంఘటన గోరంట్ల పట్టణంలో గురువారం రాత్రి జరిగింది. ఈ సంఘటనలో బాధిత మహిళ కళావతమ్మ మెడలోని 5 తులాల బంగారు చైను, అందులోని తాళి బొట్టు, గిన్నెబొట్టు గిన్నె, గుండ్లు ఉన్నట్లు బాధితులు శ్రీరాములు తెలిపారు. ఈ సంఘటనపై గోరంట్ల పోలీస్టేషన్లో కేసు నమోదు చేశారు. వివరాల్లోకెళితే పట్టణంలో నివాసముండే రిటైర్డ్ విద్యుత్ శాఖ ఉద్యోగి శ్రీరాములు, పార్వతమ్మ దంపతులు భారతీయ స్టేట్ బ్యాంక్ ఎదురుగా నివాసం ఉంటున్నారు.



## బిడది టౌన్‌షిప్ వెంటనే నిలిపివేయాలి

**కర్ణాటక రాష్ట్ర రైతు సంఘం జిల్లాధ్యక్షుడు పూజారప్ప.ఆగ్రహం.**

**ఆగస్టు 22 సీమ వార్త సాయంత్రం. సాయంత్రం.** పావగడ: బెంగుళూరు దక్షిణ జిల్లా బిడది ప్రాజెక్ట్ టౌన్‌షిప్ కోసం ఫలవంతమైన వ్యవసాయ భూమిని స్వాధీనపరచుకునే ప్రక్రియ వెంటనే నిలిపి వేయాలని కర్ణాటక రాష్ట్ర సంఘం జిల్లా అధ్యక్ష పూజరప్ప ఆగ్రహ వ్యక్తం చేశారు. పట్టణశీలోని నిరీక్షణా మందిరంలో శనివారం కర్ణాటక రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో జరిగిన పత్రికా సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. సమృద్ధిగా నీటి వ్యవసాయ భూమిని నాశనం చేసి టౌన్‌షిప్ చేపట్టే పని రైతు వ్యతిరేకశీ మరియు జీవ పర్యావరణ వ్యవస్థకు వినాశకరమైనదని ఆయన తెలిపారు. ప్రభుత్వం రైతులకు డబ్బు ఆశ చూపి రైతులను దిక్కు తప్పించేపని చేస్తోందని , భూమి రైతులకు జీవనాధారం అని , 10 కోట్ల డబ్బు ఇచ్చిన రైతులు భూమిని ఇవ్వడానికి సిద్ధంగా లేరన్నారు, భూమిని అమ్ముకొని రైతులు ఎలా జీవనం చేయాలని ఆయన ప్రశ్నించారు. దేశానికి ఆహారం సరఫరా చేయటంలో రైతుల పాత్ర కీలకమైనదని ప్రభుత్వం వల్ల రైతులకు ఇబ్బంది కలుగకుండా ముఖ్యమంత్రి డీ కే శివకుమార్ వెంటనే టౌన్ షిప్ ప్రాజెక్ట్ నిలిపివేయాలని, లేని పట్ల కర్ణాటక రాజ్యంలోని అన్ని సంఘ సంస్థలతో కలిసి పోరాటం చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ సందర్భంలో తాలూకా అధ్యక్షులు శివ, గోపాల్, రామాంజి, మార్జన్, దేవనాతప్ప, సదాశివప్ప, నడిపన్న, హనుమంతరాయ, నరసింహమూర్తి, దుర్గప్ప ఈరన్న మరియు అనేక రైతులు పాల్గొన్నారు.



## పోలింగ్ స్టేషన్ ను ఆకస్మికంగా తనకి చేసిన ఎన్నికల అధికారి

**మడకశిర ఆగస్టు 22 సీమ వార్త సాయంకాలం** నియోజకవర్గ పరిధిలోని గుడిబండ మండలం గునేమోరుబాగల్ పోలింగ్ స్టేషన్ నెంబర్ 97 కు సంబంధించి నోటీసు విచారణ కొరకు ఎన్నికల అధికారి విజయ కుమారి , ఎంపీడీఓ కేశవరెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు పోలింగ్ స్టేషన్లను తనిఖీ చేసి సలహాలు సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మడకశిర ఎన్నికల సిబ్బంది రామకృష్ణ సిబ్బంది ఉన్నారు.



## గ్రామస్తుల ఐక్యమత్యానికి ప్రతీక సీతారాముల ఆలయ నిర్మాణం

**వేమారెడ్డి పల్లిలో మూడు రోజులు పాటు ప్రారంభోత్సవ కార్యక్రమాలు**

**ఓబులదేవరచెరువు (ఆగస్టు23)సీమవార్త: సాయంత్రం.** ఓడి చెరువు మండలం వేమారెడ్డి పల్లి లో నిర్మాణం పూర్తి చేసుకొని ప్రారంభ కార్యక్రమాలు జరుపుకుంటున్న సీతారాముల ఆలయం గ్రామస్తుల ఐక్యమత్యానికి నిదర్శనంగా నిలుస్తోంది.గత మూడు రోజులుగా ఆగస్టు 21,22,23 తేదీలలో ప్రారంభోత్సవ కార్యక్రమం స్థానిక గ్రామస్తులు అత్యంత వైభవంగా ప్రతిష్టాత్మకంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టారు.ఇందులో భాగంగా గోపూజ, గంగపూజ,గణపతి పూజ,కంకణాదరణ, అంకురార్పణ,అగ్ని ప్రతిష్టాపనతో పాటు సహస్రనామార్చన కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.మురళి స్వామి ఆధ్వర్యంలో మంత్రోచ్చారణల మధ్య పూజలను సంప్రదాయబద్ధంగా జరిపారు.దీంతో సీతారాముల ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమంతో గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది.అంతేగాక ఆలయానికి విద్యుత్ దీపాలతో అలంకరించడంతో ప్రత్యేక శోభ ఏర్పడింది. చివరి రోజు ఆదివారం కార్యక్రమం మరింత వైభవంగా జరగనుంది. ఇలా గ్రామస్తులు అందరూ ఐక్యమత్తంగా నిలబడి ఆలయం నిర్మించడంతో ప్రారంభోత్సవ కార్యక్రమం కూడా అత్యంత వైభవంగా జరుగుతోంది. మూడు రోజుల కార్యక్రమంలో స్థానికులతో పాటు చుట్టుపక్కల గ్రామస్తులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## ఆయుష్ ఆధ్వర్యం లో ఉచిత వైద్య శిబిరం

**లేపాక్షి ఆగస్టు 22 సీమ వార్త : సాయంత్రం.** లేపాక్షిలోని వీరభద్ర అన్నప్రసాద ట్రస్టు ఆధ్వర్యంలో శనివారం ఆయు ర్వేద వైద్యాధికారిణి సాహితి ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.శిబిరంలో కీళ్ల నొప్పులు, నడుము నొప్పి, చర్మ వ్యాధులు, జీర్ణ సమస్యలు, మధు మేహం, రక్తపోటు తదితర వ్యాధులతో వచ్చిన రోగులను పరీక్షించి ఉచిత మందులు అందిం చారు..ఈ కార్య క్రమంలో వైద్య సిబ్బంది ఇరగంరెడ్డి, యోగా శిక్షకులు శ్రీనివాసరెడ్డి, వాలం టీర్లు నళినాక్షి, శివ కుమార్, చంద్రశేఖర్ పాల్గొన్నారు. దాదాపు 150 మంది ఈ శిబిరంలో సేవలు పొందారు.



## పుట్టపర్తి శిల్పారామంలో రేపు సాంస్కృతిక సంబరాలు

**ధర్మవరం కళాకారుల కూచిపూడి, జానపద నృత్యాలు**

**ప్రజలు విచ్చేయాలని ఏవో క్రిష్ణప్రసాద్ పిలుపు**

**పుట్టపర్తి ఆగస్టు 22 (సీమవార్త సాయంకాలం బ్యూరో) :** పుట్టపర్తి శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 7.30 గంటల వరకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించను న్నట్లు పరిపాలన అధికారి ఎస్.క్రిష్ణప్రసాద్ తెలిపారు. ధర్మవరానికి చెందిన శ్రీనివాస నృత్యాలయ ఆఫ్ ఆర్ట్స్ నృత్య గురువు జి.అర్జున్ భరద్వాజ్ శిష్య బృందం కూచిపూడి, జానపద నృత్య ప్రదర్శనలతో అలరించనున్నారన్నారు. కావున పుట్టపర్తి పట్టణ పుర ప్రజలు, భక్తులు, యాత్రికులు అధిక సంఖ్యలో శిల్పారామానికి విచ్చేసి ఈ సాంస్కృతిక కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.



## చిరంజీవికి జన్మదిన పూజలో... జనసైనికులు.

**గోరంటలో ప్రత్యేక పూజలు నిర్వహించిన...**

**మండల మెగా యూత్ ఫోర్స్ అధ్యక్షులు.**



**గోరంట్ల ఆగస్టు 22 సీమ వార్త సాయంత్రం.** గోరంట్ల మండల మెగా యూత్ ఫోర్స్ మండల అధ్యక్షుడు పాగుతోట వెంకటేష్ ఆధ్వర్యంలో గంగిరెడ్డిపల్లి ఆంజనేయ స్వామి దేవాలయంలో పద్మ భూషణ్ మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు చిరంజీవి పేరున ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి సురేష్ గోరంట్ల మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు

## కాలనీ అభివృద్ధి, అన్నా క్యాంటీన్ నిర్మాణం పనులు పరిశీలన.

**పనుల నాణ్యతను పరిశీలించిన....టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి.**





**గోరంట్ల ఆగస్టు 22 సీమ వార్త సాయంత్రం.** గోరంట్ల మేజర్ పంచాయతీలో బూడిదదిన్నె లో 30 లక్షలతో చేపడుతున్న అభివృద్ధి పనులను మండల టిడిపి కన్వీనర్ బాలకృష్ణ చౌదరి పర్యవేక్షించారు. అలాగే పట్టణంలోని బస్టాండ్ వద్ద మంత్రి సవితమ్మ సొంత నిధులతో నిర్మించిన అన్న క్యాంటీన్ అభివృద్ధి పనులను కన్వీనర్ బాలకృష్ణ చౌదరి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయనతోపాటు టీడీపీ జిల్లా నరేష్ కుమార్, 5 మ్యాన్ కమిటీ సభ్యులు గంగాధర్,సిక్స్ మ్యాన్ కమిటీ సభ్యులు, నాగేనాయక్, కూరమాల జయరాం, జనసేన మండల అధ్యక్షులు సంతోష్, జనసేన వెంకటేష్, మాజీ వార్డు మెంబెర్ పసుపులేటి శ్రీనివాసులు, బాలకృష్ణ,గాజుల రమేష్,సద్దాం, హరీ,సుభాహన్, నరేంద్ర,వెంకటేష్,షణ్ముఖ నాయక్,గోవిందప్ప,గంగాధర్,భరత్ కుమార్, శ్రీశైలం శ్రీనివాసులు పాల్గొన్నారు

## పెనుగొండ ప్రభుత్వ కాలేజీలో...స్వచ్ఛ భారత్ ప్రోగ్రాం.

**పెనుగొండ ఆగస్టు 22 సీమ వార్త సాయంత్రం.** జూనియర్ కళాశాలలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాల పెను కొండ లో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లచే స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది కార్యక్రమంలో విద్యార్థుల చేత పరిసరాల పరిశుభ్రత కొరకు ప్రతిరోజు కొంత సమయం కేటాయిస్తానని నా వంతు కృషి చేస్తానని స్వచ్ఛత కార్యక్రమాల కొరకు శ్రమదానం చేసి పరిశుభ్ర ఆంధ్ర ప్రదేశ్ సాధించే సంకల్పానికి కట్టుబడి ఉంటానని మన ఆంధ్ర ప్రదేశ్ ను స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దుటకు నా వంతు కృషి చేస్తా ప్రమాణం చేయించారు అనంతరం కళాశాల ప్రాంగణంలో మొక్కలకు నీళ్లు పోసి ప్రాంగణాన్ని శుభ్రపరిచారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బషీర్ అహ్మద్ నరసింహమూర్తి జయప్రకాష్ ఎన్ ఎస్ ఎస్ పి ఓ లు హాఫీజ్, శివన్న,రవికుమార్ మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.



Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A2860 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881